జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 21,ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# వైద్యుల నిర్వాకం..
# నవజాత శిశువు మృతి

ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన
కుటుంబీకుల ఆందోళన
వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి
సర్పంచ్ డేరంగుల శంకర్, రెడ్డమోని శిరీష వెంకటేష్






# డ్రగ్స్ రహిత ..
# తెలంగాణే లక్ష్యం

-ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు.. ప్రత్యేక శిక్షణకు చర్యలు
-కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం
-డ్రగ్స్ కట్టడికి అంకితభావంతో పని చేస్తున్న అధికారులకు అభినందనలు
- ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరి హద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది

వివరాలు3లో..

# స్థానిక సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది



# అట్ట పెట్టెలతో అద్భుతాలు
# అట్టపెట్టెలా కళాఖండాలు



వివరాలు3లో..

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో 9.80 కోట్ల నిధులతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన

వివరాలు4లో..



# అట్ట పెట్టెలతో అద్భుతాలు అట్టపెట్టెలా కళాఖండాలు

**-పెట్టెకు అతీతంగా... కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ అంతులేని అవకాశాలు**
**-హాస్పిటల్ పడకల నుంచి రెస్టారెంట్ ఫర్నిచర్ వరకు, పోర్టబుల్ మరుగుదొడ్లుల నుంచి "క్రేడిల్**
**-టు-కాఫిన్ తొట్లె నుండి శవ పేటిక) పరిష్కారాల వరకు**
**కార్డ్‌బోర్డ్ అట్టపెట్టెల అద్భుతాల ప్రపంచం**




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తు సస్టైనబిలిటీని నిర్మించేది ఉక్కు, ప్లాస్టిక్, కాంక్రీటు కాదు కాగితం అయితే? ఒకప్పుడు సాధారణ రవాణా అట్ట పెట్టెగా మాత్రమే భావించిన కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ (అట్టపెట్టెలు) ఇప్పుడు పరిశ్రమలు, డిజైన్, ఆవిష్కరణల రంగాలను కొత్తగా నిర్వచిస్తోంది. బలం మరియు పర్యావరణహితత్వం కలసి నడవగలవని ఇది నిరూపిస్తోంది.గ్రామీణ మార్కెట్లలో తాజా కూరగాయలను రక్షించడం నుంచి ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన స్మార్ట్‌ఫోన్లను సురక్షితంగా పంపిణీ చేయడం వరకు, కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ (అట్టపెట్టెలు) గ్లోబల్ సరఫరా శ్రేణికి వెన్నెముకగా నిలిచింది. ఫ్లూటెడ్ పేపర్‌ను రెండు లైనర్‌బోర్డుల మధ్య ఉంచే ప్రత్యేక నిర్మాణం దీన్ని తేలికపాటి, శక్తివంతమైన, ఖర్చు తక్కువ మరియు పర్యావరణ అనుకూలంగా చేస్తుంది.అయితే, ఈ కథ లాజిస్టిక్స్ రవాణా పంపిణీ వ్యవస్థ తోనే ముగియదు. టోక్యో 2020 ఒలంపిక్స్ సందర్భంగా క్రీడాకారులు కర్రుగేటెడ్ కార్డ్‌బోర్డ్‌తో తయారు చేసిన పడకలపై విశ్రాంతి తీసుకున్న విషయం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. తేలికగా ఉండే, బలమైన, పూర్తిగా రీసైకిల్ చేయగలిగే ఈ పడకలు పెద్ద స్థాయి సంస్థల్లో కూడా ఇంజినీర్డ్ పేపర్ ప్రత్యామ్నా యంగా నిలవగలదని చూపించాయి. ప్రపంచవ్యాప్తంగా విపత్తు సహాయ శిబిరాలు, తాత్కాలిక ఆసుపత్రులు, మాడ్యులర్ ఫర్నిచర్, పోర్టబుల్ టాయిలెట్లు,ఎగ్జిబిషన్ స్టాళ్లు, కార్డ్‌బోర్డ్ కాఫిన్లు వరకు ఈ పదార్థం వినియోగంలోకి వచ్చింది.ఈ వినూత్న అన్వయాలను ఇటీవల హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ కర్రుగేటెడ్ ప్యాకేజింగ్ వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహం, భారీ చార్మినార్ ప్రతిరూపం, భారీ స్వాగత మానికిన్ (బొమ్మ) ఐదుగురు వ్యక్తులను మోయగలిగే ఆసుపత్రి పడక నమూనా, ఈవెంట్ పోడియం అన్నీ కర్రుగేటెడ్ బోర్డులతో రూపొందించబడ్డాయి. జ్ఞాపికలుగా అందిం చిన ప్రత్యేక ఫోటో ఫ్రేమ్‌లు కూడా ఈ పదార్థం సామర్థ్యాన్ని చాటిచెప్పాయి. డిజైనర్లు, ఆర్కిటెక్టులు కర్రుగేటెడ్ బోర్డును సృజనాత్మక మాధ్యమంగా స్వీకరిస్తున్నా రు. కేఫేలు, రిటైల్ ఇంటీరియర్లు, ట్రేడ్ షో బూత్‌లు, శిల్పాలు, ఇన్‌స్టాలేషన్లు, జీవ పరిమాణ విగ్రహాలు వరకు ఇంజినీర్డ్ పేపర్‌తో రూపొందిస్తున్నారు. శబ్ద నియంత్రణ, ఇన్సులేషన్, అనుకూలీకరణ సౌలభ్యం, బయోడిగ్రేడబిలిటీ దీన్ని గ్రీన్ బిల్డింగ్ మెటీరియల్‌గా నిలబెడుతున్నాయి.అట్ట పెట్టెల ప్యాకేజింగ్ ఆర్థికంగా కూడా బలమైన రంగం. వేలాది ఎంఎస్ఎంఈలకు ఉపాధి, తయారీ, లాజిస్టిక్స్, రీసైక్లింగ్ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది. ఈ-కామర్స్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ డెలివరీ రంగాల వృద్ధితో డిమాండ్ మరింత పెరుగుతోంది. తేమ నిరోధకత, అధిక బలం, బ్రాండింగ్ సామర్థ్యం, స్మార్ట్ ట్రాకింగ్ వంటి నూతన లక్షణాలతో కార్గేటెడ్ బోర్డులు అభివృద్ధి చెందుతున్నాయి.

# వైద్యుల నిర్వాకం.. నవజాత శిశువు మృతి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన కుటుంబీకుల ఆందోళన**
**వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి**
**సర్పంచ్ దేరంగుల శంకర్, రెడ్డమోని శిరీష వెంకటేష్**
**బతిమిలాడిన వినకుండా వైద్యుల బలవంత ప్రసవం**




**యాచారం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** వైద్యం కోసమని వచ్చిన నిండు గర్భిణీ సరైన వైద్యం అందక వైద్యుల నిర్వాకంతో పుట్టిన మగ శిశువు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. మల్కిజుగూడ కు చెందిన నాన్కంపేట కృష్ణ సతీమణి కళ్యాణి నిండు గర్భిణిగా ఉన్న ఆమె పురిటి నొప్పులతో ప్రసవం కోసం ఈనెల 19న ఉదయం 6 గంటలకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఉదయం నుంచి సాయంత్రం 6 వరకు తీవ్రమైన నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కళ్యాణికి ఎట్టకేలకు మగ శిశువు జన్మించగా అప్పుడే మృతి చెందింది. ప్రసవం అయ్యేలా లేదని నగరంలోని ఆసుపత్రికి వెళ్తామని కుటుంబీకులు ఎంతగా బతిమిలాడినా వినకుండా వైద్యులు బలవంతంగా ప్రసవం చేసి శిశువు మృతికి కారణమయ్యారని బంధువులు, కుటుంబీకులు ఆరోపించారు. స్కానింగ్ లో శిశువు మూడున్నర కిలోలు ఉన్నాడని శిశువు బరువు అంతకన్నా ఎక్కువ ఉందని ప్రసవం అయ్యేలా లేదని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాలని బంధువులు కుటుంబీకులు చెప్పారు. నొప్పులతో ఇబ్బందులు పడుతున్నానని కళ్యాణి వేడుకుందని అయినా వైద్యులు పెడచెవిన పెట్టారని అన్నారు. రెండవ కాన్పు కాగా నొప్పులు తీసేందుకు ఇబ్బంది పడుతున్నావేంటి అని వైద్యులు కళ్యాణిని ప్రశ్నించారని తల్లి చంద్రకళ చెప్పారు. సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ శిరీష వెంకటేష్ మాట్లాడుతూ వైద్య సేవలు అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది కచ్చితంగా వైద్యుల నిర్లక్ష్యమే అన్నారు. ఇలాంటి నిర్లక్ష్య ఘటనలపై, వైద్యుల పని తీరుపై అధికారులు చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బోయిన్‌పల్లి లో 'ఈ విటారా' ఎలక్ట్రిక్ కారు ఆవిష్కరణ



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లిలోని ఆటో ఫిల్ లిమిటెడ్ నెక్సా మారుతి షోరూమ్లో మారుతి సుజుకి నూతన ఎలక్ట్రిక్ వాహనం 'ఈ విటారా'ను ఘనంగా మార్కెట్లోకి విడుదల చేశారు. కార్యక్రమంలో కాచిగూడ ఏసీపీ వై. హరీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మారుతి సుజుకి కమర్షియల్ బిజినెస్ హెడ్ యోగేష్ గుప్తా, షోరూమ్ సీఈఓ హరే రామ్ సింగ్, షోరూమ్ మేనేజర్ రమణారెడ్డి జ్యోతి ప్రజ్వలన అనంతరం వాహనాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, 61 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో 543 కిలోమీటర్ల వరకు రేంజ్ అందించే విధంగా ఈ విటారాను రూపొందించామని తెలిపారు. ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా ఉండగా, వేరియంట్ ఆధారంగా గరిష్ట ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు.సురక్షిత ప్రయాణానికి 7 ఎయిర్‌బ్యాగ్స్, లెవల్-2 ఏ డి ఏ ఎస్ ఫీచర్లు, ప్రీమియం మ్యూజిక్ సిస్టమ్ వంటి అత్యాధునిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు. అదనంగా భారత్ ఎన్‌క్యాప్ ఫైవ్ స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను పొందినట్లు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్‌డిఎం నిఖిల్, క్వాలిటీ మేనేజర్ పూజ జైన్, మేడ్చల్ షోరూమ్ మేనేజర్ రోశయ్య, ఫైనాన్స్ మేనేజర్ సురేష్, టీం లీడర్లు సాయి వికాస్, వెంకటేష్, నగేష్, అభిలాష్, ఈవీఆర్ఎం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో మాక్ పార్లమెంట్

**- దేశ సమస్యలపై విద్యార్థుల చర్చలు**







**చేవెళ్ల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):**చేవెళ్లలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో శుక్రవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలుగా విడిపోయి దేశంలోని ప్రస్తుత సమస్యలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సభా నిర్వహణ పార్లమెంటరీ నియమ నిబంధనల ప్రకారం సాగింది.ప్రశ్నోత్తరాల సమయంలో మహిళలు, పిల్లల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులు ప్రశ్నించారు. కోవిడ్ తర్వాత విద్యా వ్యవస్థ సంక్షోభంలో పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, రైతులకు కనీస మద్దతు ధర అమలు వంటి అంశాలపై కూడా స్వల్పకాలిక చర్చ జరిగింది. విద్యార్థులు తమ వాదనలు స్పష్టంగా వినిపిస్తూ సభా వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పార్లమెంటరీ నిబంధనలు ఉల్లంఘించిన సభ్యులను మార్షల్ ద్వారా బయటకు పంపించే సన్నివేశాలను కూడా విద్యార్థులు ప్రదర్శించారు. ఈ దృశ్యాలు నిజమైన పార్లమెంట్‌ను తలపించేలా కనిపించాయి. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు షాహినాబేగం, పీడీ ఆంజనేయులు, శ్రీనివాస్, మహేశ్వరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి తహసిల్దార్‌ను కలిసిన హిందూ స్మశాన వాటిక సభ్యులు

**అధికారులతో మాట్లాడుతున్న జంపన ప్రతాప్**




**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**చిన్నతోకట్టలోని జీఎం అంజయ్య స్మారక హిందూ స్మశాన వాటికకు సంబంధించి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి స్పష్టమైన సరిహద్దులు నిర్ణయించాలని స్మశాన వాటిక కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో సభ్యులు తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతిను కలిసి వినతిపత్రం సమర్పించారు.దాతల సహకారంతో స్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా హద్దులు ఖరారు చేయాలని వారు కోరారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్, సికింద్రాబాద్ ఆర్డీవోలకు కూడా వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో, ఎయిర్‌పోర్ట్ అథారిటీ మరియు డిఫెన్స్ అధికారులతో కలిసి త్వరలోనే సంయుక్త సర్వే నిర్వహించి హద్దులను స్పష్టంగా ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, డీఎం అశోక్, యాదయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పారునశీది నాగులు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ కు చెందిన పారునశీది నాగులు కు డివిజన్ బీజేపీ సీనియర్ నేతలు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జాజేరావు శ్రీను, రాము, గంగారం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

# నూతన సీఐ లక్ష్మినారాయణ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**- బీజేపీ పార్టీ నాయకులు బరిగెల రాజు గౌడ్ జాపాల సుధాకర్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)**జీహెచ్ఎంసీ పరిధిలో తుకుగూడా డివిజన్లోని పహాడీషెరీఫ్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులైన సీఐ లక్ష్మినారాయణ రెడ్డి ని తుక్కుగూడ బీజేపీ పార్టీ నాయకులు బరిగెల రాజు గౌడ్, జాపాల సుధాకర్, భోద యాదగిరి రెడ్డి కలిసి సీఐ గారిని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తుకుగూడా డివిజన్లో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, పోలీస్ శాఖకు మా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల

## కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్

## మొదటి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ ప్రారంభం



**యాచారం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్ అన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇల్లు మొదటి గృహాన్ని మాజీ ఎంపీటీసీ మోటి శ్రీశైలంతో కలసి ఆయన ప్రారంభించారు. సంపత్ శ్రీశైలం మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన మొరు గు లలితకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్ర వేశం చేయడం అభినందనీయమని అన్నారు. గూడు లేని నిరుపేదల ఆశలు నెరవే ర్చుకోవాలన్నదే నిరుపేదల సొంతింటి కల అన్నారు. అర్హులైన లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం నింపేలా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. అర్హులం దరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమలో నాలుగో వార్డ్ సభ్యులు నల్లోల్ల మమత, కలకొండ మల్లేష్, నల్లోల్ల గణేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధన్యజీవి డాక్టర్ పి సరస్వతి సంస్కరణ సభ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**ఈనెల 7వ తేదీన కన్నుమూసిన సి ఆర్ ఫౌండేషన్, మహిళా, సామాజిక సేవా శ్రేయోభిలాషి డాక్టర్ పి సరస్వతి సంస్మరణ సభ శుక్రవారం ఉదయం చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కొండాపూర్ లో నడుస్తున్న వృద్ధాశ్రమ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సభకు సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ సరస్వతి గత 21 సంవత్సరాలుగా ఆశ్రమంలోనే ఉంటూ ఆశ్రమ సలహామండలి సభ్యురాలిగా ఆశ్రమ అభివృద్ధికి,సి ఆర్ ఫౌండేషన్, మహిళా సమాఖ్య, పలు సామాజిక కార్యకలాపాలకు ఎన్నో విధాలుగా తోడ్పాటు అందించారని పలువురు ఆమె సేవలను స్మరించుకున్నారు.తొలుత పి సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ ఆమె సరోజినీ దేవి కంటి వైద్యశాలలో సూపర్డెంట్ గా పని చేశారని, ఆమె జీవితం అందరితో స్నేహం పూర్వకంగా వ్యవహరించే వారని,సామాజిక సేవ కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొనే వారిని చివరి దశలో కూడా ఆశ్రమంలో చాలా సంతోషంగా జీవించారని కొనియాడారు. సీ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ సి ఆర్ ఫౌండేషన్ ఆరోగ్య కేంద్రంలో ఆమె కంటి వైద్యు రాలిగా 11సంవత్సరాలు ఉచిత సేవలందించారు.సి ఆర్ పాలిక్లినిక్ మెడికల్ క్యాంపులకు, ఆశ్రమంలో వసతులు, సౌకర్యాలకు, సిబ్బంది సంక్షేమానికి వ్యక్తిగతంగా,ఆర్థికంగా తుదిశ్వాస వరకు తోడ్పాటు అందించారని ఆమె సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సరస్వతి కుమారుడు పబ్బరాజు శ్రీనివాస్,కోడలు క్రాంతి,కె. అజయ్ కుమార్, (ఉపాధ్యక్షులు) ,చెన్నమనేని వెంకటేశ్వర రావు, (కార్యదర్శి) పీజే చంద్రశేఖర్ రావు, మాజీ ఎమ్మెల్సీ, (కార్యదర్శి ), డాక్టర్ కె. రజని, డైరెక్టర్, సీ ఆర్ పాలిక్లినిక్ , రాజేందర్ రావు(ఆశ్రమ సలహామండలి సభ్యులు), ఆశ్రమ వాసులు సీనియర్ విశ్రాంత జర్నలిస్ట్ ఏపీకే ప్రసాద్, విశ్రాంత సైంటిస్ట్ మల్లంపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ అడపా రామారావు, మహిళా సంక్షేమ కేంద్ర కమిటీ సభ్యులు ప్రేమ పావని ప్రసంగించారు. ఫౌండేషన్ ట్రెజరర్ మరియు వృద్ధాశ్రమ డైరెక్టర్ వి. చెన్నకేశవ రావు సభను నిర్వహించారు.చివరగా డాక్టర్ పి సరస్వతి కుమారుడు పబ్బరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ తాను వృత్తిరీత్యా విదేశం లో నివసిస్తున్నప్పటికీ డాక్టర్ సరస్వతి నిశ్చింతగా సి ఆర్ ఫౌండేషన్ ఆశ్రమం లో ఉన్నారని, తమ మాతృమూర్తి పై సీ ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు చూపిన ప్రేమ, ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ఫౌండేషన్ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం సభ్యులు, సి ఆర్ పాలిక్లినిక్ సిబ్బంది, ఆశ్రమం మేనేజర్ శ్రీనివాస్, ఆశ్రమవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం ఎక్సైజ్ పోలీసులు

**-ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు.. ప్రత్యేక శిక్షణకు చర్యలు**

**-కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం**

**-డ్రగ్స్ కట్టడికి అంకితభావంతో పని చేస్తున్న అధికారులకు అభినందనలు**

**- ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు**






**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్ డ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువత భవిష్యత్తు నాశనమవుతోంది.ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయి.తలిదండ్రుల ఆశలు అడియాశలవుతున్నాయి. ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుంచి ఏరిపారేయాలి. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం కావాలి అని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు.ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు.స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తాం అని జూపల్లి ప్రకటించారు. అక్రమ మద్యం నియంత్రణ,మాదక ద్రవ్యాల నిర్మూలనకు అంకితభావంతో పని చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అభినందించారు.రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి అధికారులు తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలని,ఈ పోరాటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అధికారుల వెంటే ఉంటుందని, అవసరమైన వనరులు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.ఎక్సైజ్ శాఖ అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన సహాయ సాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు సయ్యద్ యాసిన్ ఖురేషీ,ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్,జాయింట్ కమిషనర్ (ఎన్ఫోర్స్మెంట్ ) జి.అంజన్ రావు,డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్,ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# గంగారం తండాలో ఇంద్రమ్మ ఇల్లుకు ముగ్గు పోసిన గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్

**మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం గంగారం గ్రామ పంచాయతీ గంగారం తండాలో ఇంద్రమ్మ ఇల్లుకుగంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ముగ్గు పోయడం జరిగింది. ఇంక కొన్ని కొత్త ఇల్లు 20 ఇండ్లు కావాలని అప్లికేషన్ గ్రామపంచాయతీకి దరఖాస్తులు వచ్చాయని సర్పంచ్ తెలిపారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని ప్రజలందరికీ సుఖ సంతోషాలతో గ్రామం అభివృద్ధి ఉండాలని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు.ఇంకా కొన్ని ఇందిరమ్మ ఇల్లు రెండో విడతలోని రాయడానికి ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, వార్డ్ మెంబర్ ఎం రవి, ఎం దేవా, ఏం భాస్కర్, ఎం ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో 9.80 కోట్ల నిధులతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో 9 కోట్ల 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ప్రజలకు మౌలిక వస్తువులు కల్పించడంలో నిధులు ఎన్నైనా ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా అభివృద్ధి కొనసాగించడం జరిగిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులు అన్నిటిని కూడా అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

**- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**-సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**-మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**-మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎంపీ,మేడ్చల్ ఎమ్మెల్యే**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వేదిక బాంక్వేట్ హల్ లో శుక్రవారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్ని 2026 డైరీ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో లోకల్ జర్నలిస్టుల పాత్రమరువలేనిదని,నేడు సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు .ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్,సలహదారులు కల్కూరి ఎల్లయ్య,ఉపాధ్యక్షుడు చింత రమేష్ పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ డీప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీపీఎం మండల కార్యదర్శి సృజన,సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్,మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ మాజీ ఎంపిపీ బండారు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి నర్సింగ్ రావు,కె వెంకటేష్ గౌడ్,మైనారిటీ అధ్యక్షుడు మదార్, క్లబ్ సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్,దూడల విష్ణుగౌడ్, కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,దాసరి దయాకర్ రెడ్డి,నీరుడి అంజన్ కుమార్,కార్యవర్గ సభ్యులు చిన్నం గణేష్,భూష గణెష్, మరాటి మత్స్యగిరి,జక్కు భగీరద్ రెడ్డి, మోతె రఘు తిరుపతి రెడ్డి, జంగ నరేందర్ యాదవ్, క్లబ్ సభ్యులు బైరెడ్డి సందీప్ రెడ్డి, కొండ కింది సురేందర్ రెడ్డి సిహెచ్ రవికుమార్ బి సిద్దు,తదితరులుపాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేశాం

**114 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి**

**పదవి ఉన్నా లేకున్నా ప్రజల తరపున ఉండి పోరాడుతాం**

**- మైలార్దేవుపల్లి మాజీ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** మైలార్దేవుపల్లి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేశాం అని మైలార్దేవుపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మైలార్దేవుపల్లి డివిషన్లో 114 కోట్ల నిధులతో 33 అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు బాక్స్ తాగునీటి సమస్య లాంటి వివిధ అభివృద్ధి పనులకు పెద్దపీట వేసి కృషి చేయడం జరిగిందన్నారు. జిహెచ్ఎంసి నిధులతోపాటు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి లో ముందుకు వెళ్లామన్నారు. జిహెచ్ఎంసి నుంచి తెచ్చిన నిధులు తో అభివృద్ధి చేసిన పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తానే నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసినట్లు శిలాఫలకాలు వేసుకోవడం జరుగుతుందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, శిలాఫలకాల మీద తమ పేరు లేకుండా చేయొచ్చు కానీ, ప్రజల హృదయాలలో మాత్రం మా పేరు చెరపలేరన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మైలార్దేవుపల్లి డివిజన్లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేస్తే తాము సహకరిస్తామన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉండి పోరాడుతామన్నారు. అభివృద్ధిలో ఎలాంటి వెనుకంజ వేయకుండా ప్రభుత్వంపై పోరాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, సంతు గౌడ్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, ఎల్వి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభుదాస్, పృధ్వీ రాజ్, రఘునాథ్ రాజ్ కుమార్, గోపాల్ నాయక్, కుర్మయ్య, బి.రామ కృష్ణ, రామ రావు, శేఖర్, సురేష్, దినకర్,శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించండి సారూ!

**మేడ్చల్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ డివిజన్లో చిన్నా చితుకు సమస్యలతో స్థానిక ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. మేడ్చల్ డివిజన్లోని బస్తీ దవకాన వెనక వీధిలో గత నాలుగు రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడ్డారు. శుక్రవారం స్థానికులు మీడియాతో మాట్లాడుతూ.. డ్రైనేజీ పొంగి పోర్లడం వల్ల దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని తెలిపారు. ఈ సమస్య ఇలాగే ఉంటే తాము రోగాల బారిన పడాలా అని అధికారులను ప్ర శ్నించారు. అధికారులు స్పందించి డ్రైనేజీ పొంగి పొర్లుతున్న సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు



## కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కందుకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో కందుకూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఏ ఎన్నిక అయినా పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని పేర్కొన్న ఆమె, ఇప్పటినుంచే ప్రజల మధ్య చురుకుగా పనిచేసి పార్టీ విధానాలు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు హితబోధ చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** మారేడ్‌పల్లి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ మాజీ ఛైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, నర్సింగరావు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో నేడు విద్యుత్ అంతరాయం

**- మహేశ్వరం ఏఈ చక్రపాణి**

**మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 10.30నుండి మధ్యాహ్నం 2.30వరకు విద్యుత్ అంతరాయం తుక్కుగూడ, సర్ధార్ నగర్, బాసగ హాడ, నార్త్ స్టార్ అలాగే మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5.30వర కు పెండ్యాల సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా మన్ సాన్ పల్లి, పెండ్యాల, డబిల్ గూడ, రాంచంద్రగూడ మరియు కల్వకోల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉం టుందని వినియోగ దారులు సహకరించగలరని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి తెలిపారు.

# 5 లక్షల సివిల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ ఛాలెంజ్

## -- క్రియేటర్స్ ఆఫ్ టుమారో -

## - బిల్డాథాన్ 2026 గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ వ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన తొలి వినూత్న సివిల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ వేదికగా క్రియేటర్స్ ఆఫ్ టుమారో బిల్డాథాన్ 2026 కార్యక్రమాన్ని రాధా టిఎంటి ప్రారంభించింది. రాష్ట్రంలోని 30కి పైగా ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విశేష స్పందన లభించిన ఈ పోటీ ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. గ్రాండ్ ఫినాలే ఫిబ్రవరి 21, 2026న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించబడుతుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన దాసరి, ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యువ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రోత్సహించడం మరియు నూతన ఆవిష్కరణలకు వేదిక కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. సివిల్ ఇంజనీరింగ్ ఒక దేశ అభివృద్ధికి పునాది. రహదారులు, వంతెనలు, ఆనకట్టలు, భవనాలు, నీటి సరఫరా మరియు మురుగు వ్యవస్థలు వంటి కీలక మౌలిక వసతులను సివిల్ ఇంజనీర్లు నిర్మిస్తారు. వీటి లేకుండా వాణిజ్యం, నీటి భద్రత, ప్రజారోగ్యం, ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదు. మౌలిక వసతులు విలాసం కాదు దేశ స్థిరత్వం మరియు ప్రగతికి అవి అత్యవసరం. ఈ నేపథ్యంతోనే రాధా టిఎంటి ఈ బిల్డాథాన్‌ను ప్రారంభించింది. గ్రీన్ ఆ సస్టైనబుల్ కన్స్ట్రక్షన్ ఫర్ ఎ గ్రీనర్ ఫ్యూచర్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ పోటీ, విద్యార్థుల అకాడెమిక్ జ్ఞానం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక మౌలిక సదుపాయాల సవాళ్లకు వినూత్న, ప్రాయోగిక మరియు విస్తరించగల పరిష్కారాలను ప్రతిపాదించేందుకు విద్యార్థులను ప్రోత్సహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు, ప్రభుత్వ అధికారులు మరియు పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై కలిసే చైతన్యభరిత సమ్మేళనంగా నిలవనుంది. ఫైనలిస్ట్ జట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు, నిపుణుల ముఖ్యోపన్యాసాలు, ఇంటరాక్టివ్ సెషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు అవార్డు ప్రదానోత్సవం ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణలు.

# హస్మత్‌పేట్‌లో ఎస్కే కలెక్షన్స్ రెడీమేడ్ షోరూం ప్రారంభం

## రెడీమేడ్ షోరూమ్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ముద్దం



**బోయిన్‌పల్లి ఫిబ్రవరి 20. (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ మెయిన్ రోడ్, 264వ డివిజన్‌లో ఎస్కే కలెక్షన్స్ రెడీమేడ్ క్లాత్ షోరూం ఘనంగా ప్రారంభమైంది. షోరూం యజమాని మహమ్మద్ సమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందడం ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. యువ వ్యాపారులు ముందుకు వచ్చి స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించాలనే లక్ష్యంతో షోరూం ఏర్పాటు చేసిన యజమాని సమీరుద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు ఇర్ఫాన్, ఖదీర్ , సాజిద్, సూరన్న, శ్యాంసుందర్, శ్రీధర్, కమల, బాలన్న, మక్కల మహేష్, మున్నా, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రేషన్ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ స్థలాన్ని పరిశీలించిన కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు



**మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 71 లో ఇంటిగ్రేటెడ్ ఎస్ ఆర్ ఓ (సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్) కొరకు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి,మహే శ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు, ఆర్ఐ రాజిరెడ్డి పలువురు అధికారులు స్థల పరిశీలన చేయడం జరిగింది.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

## -ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్

## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలని కోరుతూ శంషాబాద్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం శంషాబాద్ లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ భారీ ర్యాలీ, ధర్నా. ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎయిర్పోర్ట్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8500 కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నాయని, దీని కారణంగా వేలాదిమంది విద్యార్థులు రోడ్ల పైకి వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. రాష్ట్ర లో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. మీ పరిపాలన ఇలాగే కొనసాగిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఖేల్ కో -కన్వీనర్ అఖిల్, రాష్ట్రా కార్యవర్గ సభ్యులు మహిపాల్, భరత్, విజయ్, చందు వివేకానంద తిరుపతి, దినేష్ ,మేఘన , హారిక తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** నగరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఇటీవల రాష్ట్ర సెక్రటేరియట్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖలు , హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరాం, హౌసింగ్ పీడీ అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను త్వరితగతిన గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పేద ప్రజలకు సొంతింటి కల సాకారం కావడానికి అవసరమైతే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో మాట్లాడి ఎక్కువ మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

# పాఠశాలకు మైక్ సెట్ అందజేసిన పూర్వ విద్యార్థులు

## - పాఠశాల అవసరాల కోసమే మైక్ సెట్ అందజేత

## - పాఠశాల అభివృద్ధి కోరడం అభినందనీయం: టీచర్లు




**యాచారం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో కూడా తామెప్పుడు పాఠశాల అభివృద్ధికి ముందుంటామని పూర్వ విద్యార్థులు చెప్పారు. నందివనపర్తి జెడ్పి హైస్కూల్లో ఈనెల 8న అదే పాఠశాలకు చెందిన 1985 - 1986 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులంతా హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం పాఠశాల అభివృద్ధికి మైక్ సెట్ ను పాఠశాల హెచ్ఎం, టీచర్లకు (డొనేట్) బహుకరించారు. నాడు విద్యను బోధించిన టీచర్ల వల్లే తామంతా వివిధ స్థాయిల్లో ఉన్నతంగా స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు చెప్పారు. పాఠశాల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థమై మైక్ సెట్ అందించామని చెప్పారు. పాఠశాల అభివృద్ధిని కోరుతూ పూర్వ విద్యా ర్థులు సాయం అందించడానికి ముందుకు రావడం అభినందనీయం అని టీచర్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు టీచర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భాస్కర్ లా కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవం

## -ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి

## -జే బి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శి జె.వి కృష్ణారావు



**మొయినాబాద్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి రెవెన్యూ గల భాస్కర్ లా కళాశాల నూతన భవనం ఘనంగా ప్రారంభించారు, శుక్రవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి, బాలకిష్ట రెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హాజరై భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు. సభలో మాట్లాడుతూ జె.బి. ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శి జె.వి కృష్ణారావు మాట్లాడుతూ...ఇది కేవలం ఇటుకలతో నిర్మించిన భవనం కాదు, ఒక దూరదృష్టి ఫలితం. ఈ గోడల మధ్య భవిష్యత్ న్యాయవాదులు, న్యాయమూర్తులు, విధాన రూపకర్తలు తీర్చిదిద్దబడతారు అని పేర్కొన్నారు. న్యాయం, రాజ్యాంగ విలువలు, హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేసే న్యాయవేత్తలను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ నాణ్యమైన న్యాయ విద్య రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని చెప్పారు. జెబీఈఎస్ యాజమాన్యం అత్యాధునిక సదుపాయాలతో విద్యా వాతావరణాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు అభినందించారు. న్యాయవాదులు సమాజంలో న్యాయం కాపాడే శక్తులని పేర్కొన్నారు. గౌరవ అతిథి ఎన్, వెంకటేశ్వర్లు ఆధునిక న్యాయ విద్యలో ప్రాయోగిక శిక్షణ, పరిశోధన, నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. జెబీఈఎస్ డైరెక్టర్ సి హెచ్ సంజయ్ జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా ఈ భవనం నిర్మించబడిందని తెలిపారు. కార్యక్రమంలో జేబీ గ్రూప్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించిన మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లో “ఉమెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్” సర్టిఫికెట్ కోర్సు నుప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ ప్రారంభించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లో “వుమెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ)” సర్టిఫికెట్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కోర్సు కమీషన రేట్ శీట కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మహిళల సాంకేతిక సాధికారత లక్ష్యంగా ప్రవేశపెట్టబడింది.ఈ సర్టిఫికెట్ కోర్సు మొత్తం 30 గంటలు, 15 రోజులపాటు నిర్వహించబడుతుంది. కోర్సు అనంతరం విద్యార్థినులకు ప్లేస్మెంట్ మార్గదర్శకత్వం కూడా నిర్వాహకులు అందించనున్నారు.ఈ కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్. సంగి రమేశ్ మాట్లాడుతూ “ నేటి డిజిటల్ యుగంలో మహిళలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. సాంకేతిక రంగంలో ఉన్న జెండర్ గ్యాప్‌ను తగ్గించడానికి ఇటువంటి కోర్సులు కీలకమని పేర్కొన్నారు.మహిళలలో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందిస్తూ సాంకేతిక రంగంలో సమానత్వాన్ని సాధించేందుకు ఈ సర్టిఫికెట్ కోర్సు ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందని మహిళలు కూడా టెక్నాలజీ రంగంలో సమాన అవకాశాలను పొందాలంటే, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అత్యవసరమని అన్నారు.లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధి సంజీవ్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఏఐ వినియోగం విస్తరిస్తోందని, మహిళలు ఈ రంగంలో ముందంజలో ఉండేందుకు ప్రత్యేక శిక్షణ అవసరమని తెలిపారు. కోర్సు పూర్తిచేసిన వారికి ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం చేయడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడానికి సహకరిస్తామని తెలిపారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ జహీదా బేగం మాట్లాడుతూ “విద్యార్థినులలో సాంకేతిక అవగాహన పెంపు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల విస్తరణ దిశగా ఇటువంటి కార్యక్రమాలు కీలకమని” తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఏ ఎస్ దుర్గాప్రసాద్



**శామీర్ పేట్, ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి)** కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ వృత్తిని పునర్నిర్మించడమే లక్ష్యంగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మక రీజినల్ కాస్ట్ అండ్ మేనేజ్ మేంట్ అకౌంటెంట్స్ కన్వెన్షన్ – 2026ను నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని లియోనియా రిసార్ట్స్ లో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కు చెందిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండు రోజులు జరుగనున్న ఈ సదస్సు కు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎన్సిస్ చైర్మన్ ఐసీ ఎం ఏ ఐ మాజీ అధ్యక్షులు సీఎం ఏ డాక్టర్ ఏ ఎస్ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. సి ఎం ఏ వృత్తిని పునర్నిర్మించడం స్థిరమైన విలువను, వ్యూహాత్మక ప్రభావన్నీ పెంపొందించడం అనే ఇతివృత్తంతో జరుగనున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో పరిశ్రమల అధిపతులు, విద్యావేత్తలు, విధానకర్తలు సి ఎం ఏ నిపుణులు ఉన్నారు. పనితీరులో అత్యుత్తమ ప్రమాణాలు, బాధ్యతయుతమైన వృద్ధి, భవిష్యత్తు సవాళ్ళను ఎదుర్కొనే లక్షణాలు పెంపొందించడం లో సి ఎం ఏ పాత్ర ను బలోపేతం చేయడం పై ఈ సదస్సు ద్రుష్టి సారించింది. ఈ సందర్భంగా ఎన్సీపీ చైర్మన్, ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు సీఎంఏ డాక్టర్ ఏ ఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. సంస్థాగత పనితీరును మెరుగుపరచడం లో, దేశ నిర్మాణ మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఇంటిగ్రెటెడ్ కాస్ట్ లీడర్ షిప్ అమలు డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటివి అత్యంత కీలకమన్నారు. అనంతరం సీఎంఏ, టీసీఏ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ... వ్యూహాత్మక వ్యాపార భాగస్వాములుగా సీఎంఏ పాత్ర మారుతుందన్నారు. ఈఎస్జి (పర్యావరణం, సామజిక, పాలన )గవర్నెన్స్, వ్యాల్యూ ఇంజనీరింగ్ వంటి కీలక రంగాలలో నిపుణులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. తద్వారా స్థిరమైన, బాధ్యతయుతమైన వృద్ధికి ఈ వృత్తి కట్టుబడి ఉందని చెప్పవచ్చున్నారు. అదేవిదంగా ఎస్ఐఆర్సీ చైర్మన్ సీఎంఏ విజయ్ కిరణ్ ఆగస్త్య మాట్లాడుతూ... ఇది కేవలం చర్చ వేదిక మాత్రమే కాదని, ఆచరణత్మక జ్ఞానాన్ని పంచుకునే వేదికని చెప్పారు. వ్యాల్యూ ఇంజనీరింగ్, డిజిటల్ పెర్ఫామేన్స్ మేనేజ్మెంట్, స్థిరమైన వృద్ధి చర్చల ద్వారా సంస్థాగత పరివర్తనకు సీఎంఏ లను సిద్ధం చేయడమే మా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐసీఎం ఐఏ విజయ్ కిరణ్ ఆగస్త్య, ఎస్ఐఆర్సీ ట్రెజరర్ సీఎంఏ కేవిఎన్ లావణ్య, ఐసీఎంఏ ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, ఎస్ఐఎఫ్ఏ మాజీ అధ్యక్షులు సీఎంఏ ఏఎన్ రామన్ పాల్గొన్నారు.



# యాదిలో సిరిపురం యాదయ్య స్మృతులు

**-అమరుల త్యాగాలు, ఆత్మబలిదానాలను మరిచిన బి ఆర్ ఎస్**
**-తెలంగాణ ఇచ్చి కాంగ్రెస్ త్యాగం**
**- అధికారం అనుభవించిన కెసిఆర్**
**-అమరుడికి ఘన నివాళి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ త్యాగం చేస్తే అధికార భోగం అనుభవించింది బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబం అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు.సరిగ్గా 16ఏళ్ల క్రితం మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సిరిపురం యాదయ్య ఆత్మబలిదానం చేసుకున్నారని కెవిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించాయి.మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రజలు, విద్యార్థుల ఆత్మబలిదానాల పునాదులపై ఏర్పడ్డ ప్రత్యేక రాష్ట్రంలో అమరుల త్యాగాలను విస్మరించారని ఆయా కుటుంబాలకు బి ఆర్ ఎస్ న్యాయం చేయలేదని కిచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం పార్లమెంట్ లో కాంగ్రెస్ హయాంలో సోనియాగాంధీ నాయకత్వంలో తెలంగాణ బిల్లుకు ఆమోదం లభించిన రోజు ఫిబ్రవరి 20 అని గుర్తు చేసుకున్నారు.లోక్ సభలో ఫిబ్రవరి 18, రాజ్యసభ ఫిబ్రవరి 20న బిల్లుకు ఆమోదం తెలిపాయని లక్ష్మారెడ్డి చెప్పారు.విపక్షాలు, ఆంధ్ర ఎంపీలు వ్యతిరేకించినా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని సోనియమ్మకు మరోసారి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ చైర్మన్‌గా దేవర సమత వెంకట్ రెడ్డి బాధ్యతల స్వీకారం

**- అభివృద్ధే లక్ష్యం -- ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ**
**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య**





**చేవెళ్ల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైన దేవర సమత వెంకట్ రెడ్డి శుక్రవారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గ సభ్యులు చైర్మన్ ను శాలువులతో పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

**ఎమ్మెల్యే శుభాకాంక్షలు -- అభివృద్ధికి సూచనలు**

బాధ్యతలు స్వీకరించిన చైర్మన్‌కు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**చైర్మన్ హామీ -- సమన్వయంతో ముందుకు**

చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. పట్టణంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరుతూ, పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సలహాలు, సూచనలు పాటిస్తూ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

# మైనారిటీ యువతకు ఉచిత శిక్షణ

## -- 20 నుంచి 27 ఫిబ్రవరి వరకు దరఖాస్తుల స్వీకరణ

**కలెక్టరేట్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని మైనారిటీ యువతకు అంగ ముస్లింలు, సిక్కులు, జైనులు, బౌద్ధులు తదితరులకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యా అర్హత పత్రాలతో కలిసి 20-02-2026 నుంచి 27-02-2026 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఈ శిక్షణల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా 2వ అంతస్తు, ×ఃజ కాంప్లెక్స్‌లో స్వీకరించబడతాయి. మరిన్ని వివరాలకు 9849204476, 9000168256 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.శిక్షణా కోర్సులు:క్లౌడ్ కంప్యూటింగ్క్లౌడ్ కంప్యూటింగ్ ఽ డిజిటల్ మార్కెటింగ్మైనారిటీ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా అధికారులు కోరారు.

# చిలుకూరు సురభి కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

## మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ సొంత నిధులతో ఏర్పాటు



**మొయినాబాద్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు సురభి కాలనీలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నూతన ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ తన సొంత నిధులతో ఈ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం విశేషం.గత కొన్ని నెలలుగా కాలనీలో తరచూ విద్యుత్ అంతరాయం, తక్కువ వోల్టేజ్ సమస్యలు నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. ముఖ్యంగా గృహిణులు, చిన్న వ్యాపారులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన ఖర్చును భరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ సరఫరా మెరుగుపడి, తక్కువ వోల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గుతుందని అధికారులు తెలిపారు. స్థానికులు వైస్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నెదునూరు గేట్ వద్ద పట్టుపడ్డ 10.61 కిలోల గంజాయి

- ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు
- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం



**మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం కి నెదునూరు గేట్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది.అందుకు వెంటనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వారిని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించబడింది. అనంతరం విధి ప్రకారం ఇద్దరు పంచులను పిలిపించి, వారి సమక్షంలో విచారణ నిర్వహించగా, ఆ వ్యక్తులు తమ వివరాలను క్రింది విధంగా తెలియజేశారు మల్లిశెట్టి దుర్గా మల్లి కార్జున రాజు, తండ్రి: ఆదిబాబు, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: కృష్ణాపురం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదే శ్.రామావత్ మోద మహేష్, తండ్రి: నిరంజన్, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: వి. మాడుగుల గ్రామం మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్.వారి వద్ద నుండి సుమారు 10.61 కిలోల గంజాయి మరియు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారుఈ కేసులో గంజాయి సరఫరా చేసిన వ్యక్తి శాంతి పరారీలో ఉన్నాడు. అతనిని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం తెలిపారు.

# నిధులు మంజూరై పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్డిపి నాలా పనులను వెంటనే పూర్తి చేయాలి

## జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)**నిధులు మంజూరై పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్డిపి నాలా పనులను వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ సర్కిల్‌లోగ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్, బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్, డి ఈ, ఏఈ ఎస్ ఎన్డిపి,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.నిధులు మంజూరై పెండింగ్‌లో ఉన్న ఎస్ ఎన్ డి పి నాలా పనులను వచ్చే రెండు నెలల్లో (వేసవికాల ంలోనే) పూర్తి చేయాలని,వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు అన్ని నాలా పనులు ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.నిధులు మంజూ రై పనులు ప్రారంభం కాని ఎస్ ఎన్ డి పి నాలాలు సుమా ప్యారడైజ్ నుండి పి ఎం ఆర్ గార్డెన్స్ వరకు ఎం ఆర్ సి కాలనీ నుండి సీతా మెడోస్ వరకు,నవయుగ కాలనీ నుండి సాయి కృష్ణ కాలనీ వరకు, ఎర్ర కుంట నుండి స్వేచ్ఛ నివాస్ వరకు,చిత్తం బాయి నుండి మీర్పేట్ చెరువు వరకుసున్నం చెరువు నుండి మాసబ్ చెరువు వరకుసుధమ అనుకుంట నుండి బాలాపూర్ పెద్ద చెరువు వరకు, బాలాపూర్ పెద్ద చెరువు నుండి కొత్త మానుకుంట వరకు, భురంఖాన్ చెరువు నుండి బాలాపూర్ పెద్ద చెరువు వరకు, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ నుండి వెంకటేశ్వర కాలనీ వరకు, మంత్రాల చెరువు నుండి చందన చెరువు వరకు పై పనులన్నింటిని తక్షణమే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బడంగ్పేట్--మీర్పేట్ పరిధిలో టెండర్ అయినవి టెండర్ కానివి, అత్యవసర అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి,అన్ని పనులను తక్షణమే ప్రారంభించాల్సిందిగా సూచించారు.ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం మంచినీటి సరఫరా అందించాలని అధికారులను ఆదేశించారు .ముఖ్యంగా జలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోని వాటర్ ట్యాంకుల కారణంగా నీటి ఎద్దడి నెలకొందని,తక్షణమే వాటర్ ట్యాంకులను ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ,బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి,ఎస్ ఈ కిష్టప్ప, ఎస్ ఎన్ డి పి ఈ ఈ వరలక్ష్మి, ఎస్ ఎన్ డి పి, డి ఈ. అంజుమ్ సుల్తానా డి ఈ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## -అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి)** తనపై నమ్మకంతో గెలిపించినందుకు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతీ మాదవ రెడ్డి,కౌన్సిలర్లు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు చేపట్టారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల తో పాటు పాలకవర్గ సభ్యులను మునిసిపల్ కమిషనర్ తో పాటు అధికారులు, పట్టణ ప్రముఖ రాజకీయ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ శిరీష మాట్లాడుతూ.. పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు శుభ్రత, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే, పాలకవర్గ సభ్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ, కార్యాలయ అధికారులు, సిబ్బందిని సమన్వయ పరుస్తూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తునికి రమేష్,మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అల్వాల్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవ శోభాయాత్ర

## - ముగింపు సభ లో ఎంపీ ఈటెల రాజేందర్




**ఆల్వాల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** అల్వాల్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయ ంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు. ముఖ్య వక్త గా జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మవుదూరు సూర్యనారాయణ మూర్తి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భం గా కానాజీగూడ శోభా గార్డెన్ నుండి ఓల్డ్ అల్వాల్ ఐజీ స్టాచ్యూ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్, జై శివాజీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లేబర్ అడ్డా దగ్గర ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు. శివాజీ మహారాజ్ దేశానికి చేసిన త్యాగాలు మరువలేనివి అని, దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అజిత్ సాయి, ఉదయ్ ప్రకాష్ ముయ్యి సుజాత, పద్మిని సుజాత, పెద్ద సంఖ్యలో అల్వాల్ సర్కిల్ బిజెపి శ్రేణులు, హిందూ బంధువులు, యువకులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)**హయత్ నగర్ డివిజన్ తిరుమల కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కాఫీ షాప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హయత్ నగర్ లో మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో టీ అనేది ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ఉపశమనాన్ని ఇస్తుందని, ఇలాంటి నాణ్యమైన టీ, కాఫీ సెంటర్లు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు కౌశిక్, శివ ప్రసాద్, సాయికుమార్ మాట్లాడుతూ..ఇక్కడ టీ, కాఫీ, మిల్క్ షేక్స్ లలో సుమారు 20 రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరియు ఫుడ్ ఐటమ్స్ లో శాండ్విచ్ లు, మోమోస్, మ్యాగీ, షవర్మ, సమోసాలు వంటి వెరైటీలు లభిస్తాయని తెలిపారు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా తక్కువ ధరకే ఉత్తమమైన టీ, కాఫీని అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్, జె.జె.రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల కోసం వినతి పత్రం

**- రంగారెడ్డి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి**

**మొయినాబాద్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు గౌరవనీయులైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టీజీఓల డైరీ--2026 మరియు క్యాలెండర్‌ను ఎమ్మెల్యేకు అందజేశారు.సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి తదితర సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఉద్యోగు లకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. గెజిటెడ్ అధికారుల సంక్షేమం, నివాస సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు



సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శ్రీమతి శాంతిశ్రీ, శ్రీమతి సైదమ్మ, శ్రీమతి జ్యోత్స్న, శ్రీమతి రాణి, శ్రీమతి పావని, శ్రీ మసూద్ అలీ, శ్రీ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

# ప్రాచీన చరిత్ర కలిగిన స్టేషన్ కనీస సౌకర్యాలు లేవు

**- ఎంపీ ఈటల రాజేందర్**



**అల్వాల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** స్వతంత్రం రాకమునుపే చారిత్రక ప్రాధాన్యం కలిగిన బొల్లారం రైల్వే స్టేషన్ దేశవ్యాప్తంగా ఆర్మీలో పనిచేసే సైనికులకు ప్రధాన రాకపోకల కేంద్రంగా ఉండేది. ప్రాచీన చరిత్ర కలిగిన ఈ స్టేషన్ ప్రస్తుతం కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాయలసీమ ఎక్స్ప్రెస్ ట్రైన్ బొల్లారం స్టేషన్ లో స్టాప్ చేసిన సందర్భంగా రైల్వే స్టేషన్ ను సందర్శించారు.ప్రయాణికులకు షెల్టర్ షెడ్లు లేకపోవడం, తాగునీటి సౌకర్యం, కూర్చునే బెంచీలు, శుచిత వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయి. బొల్లారం రైల్వే స్టేషన్‌ను "అమృత్ స్టేషన్" తరహాలో అభివృద్ధి చేసి, మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దాలని మా డిమాండ్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్ల స్టాపేజీల కోసం కృషి చేస్తాం. రైల్వే గేట్లు లేని ప్రదేశాల్లో రైల్వే అండర్‌పాస్‌లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాం. మొత్తం 22 బ్రిడ్జీలు (=నాదీలు, =ఖదీలు) నిర్మించేందుకు రూపకల్పన సిద్ధం చేశాం. ప్రజల భద్రత, ట్రాఫిక్ సమస్యల నివారణ, వేగవంతమైన రవాణా కోసం ఈ ప్రాజెక్టులు కీలకం. కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే శాఖలతో సమన్వయం చేసి బొల్లారం రైల్వే స్టేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి ఆధునీకరణ చర్యలు చేపడతాం అన్నారు.




# నేడు వికారాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు శనివారం వికారాబాద్ జిల్లాకు రానున్నారు. ఏబీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాల ప్రారంభోత్సవం కోసం అనంతగిరి హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఇంటెలిజెన్స్ తో పాటు సీఎం సెక్యూరిటీ వింగ్ ఎస్పీ చటర్జీ, డీఎస్పీ కృష్ణతో కలిసి ఎస్ఏపీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా సదుపాయాలు, ప్రజల నియంత్రణ చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుధీర్ (ఎల్.బి), రాజేశ్వరి, ఆర్డీఓ వాసు చంద్ర, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, మున్సిపల్ కమిషనర్ విక్రం నరసింహారెడ్డి, ఆర్ఎంబీ అధికారి శ్రీధర్, వికారాబాద్ ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఆర్టీవో వెంకటరెడ్డి, డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి, ఎలక్ట్రిసిటీ డీఈ రవి ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్, పీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లోని చట్నీస్ హోటల్ లో స్టీమర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ సమీపంలో లోని చట్నీస్ హోటల్ లో సుమారు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కోర్టు పక్కన ఉన్న చట్నీస్ హోటల్ కిచెన్ లో ఇడ్లీ తయారు చేసే స్టీమర్ పేలి ముగ్గురు కి గాయాలు పాలయ్యారు ఒకకార్మికుడికి ఇనుప ప్లేట్‌ను ఢీకొనడం వల్ల తలకు బలమైన గాయం అయింది. వెంటనే వారిని ఎన్టీఆర్ నగర్‌లోని వైద్య ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారందరూ ప్రమాదం నుంచి బయటపడ్డారు మరియు వారు చికిత్స పొందుతున్నారు. వీరు అందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారు. అని చెప్పారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పేలుడికి సంబంధించిన కారణాలు తెలుసుకుని కేసు నమోదు చేశారు

# డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

**-- అరుదైన కళాకారుడికి అభినందనలు :**

**- వనస్థలిపురం ఇన్ స్పెక్టర్‌మహేశ్**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 'తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మ శ్రీ దర్శనం మొగులయ్య' అని వనస్థలిపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్ టి. మహేశ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పీఎస్‌కు వచ్చి ఇన్‌స్పెక్టర్ మహేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి , దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్?స్పెక్టర్ టి. మహేశ్ ప్రశంసించారు.

# మోడల్ సోలార్ విలేజ్ అవగాహన కార్యక్రమం :

**కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న "మోడల్ సోలార్ విలేజ్" పథకం ను కొడంగల్ మండలం లోని అన్ని గ్రామాలు మరియు కొడంగల్ మున్సిపాలిటీ లో అన్ని వార్డులలో అమలు చేస్తున్నారు. ఈ పథకం పై అవగాహన సదస్సు 21-02-2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ( స్పెషల్ చీఫ్ సెక్రటరీ ) గటీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూకీ టీజీ రెడ్కో వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ అనిలా వికారాబాద్ జిల్లా కలెక్టర్ డిస్కం మరియు టీజీ రెడ్కో సీనియర్ అధికారులుహాజరవుతారని కాబట్టి కొడంగల్ మండలం లోని అన్ని గ్రామాల, మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ప్రజలు ఈ అవగాహన కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని పథకం ప్రయోజనాలను తెలుసుకోవాలని అధికారులు కోరారు

## ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ మరియు బాత్రూం ల నిర్మాణానికి భూమి పూజ :



**కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మండలము అంగడ్రాయిచూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మాపురం లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం మరియు బాత్రూంల నిర్మాణం కొరకు అంగడి రాయచూర్ సర్పంచ్ నాగప్ప ఏపీవో రాములు , ధర్మాపురం కాంగ్రెస్ నాయకుడు రాములు తదితరులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ధర్మాపురం కాంగ్రెస్ నాయకుడు రాములు మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు , బాత్రూంలో నిర్మాణం కొరకు రెండు లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి ల సహకారంతో ధర్మాపురం గ్రామం అభివృద్ధి పథంలో కొనసాగుతోందని తెలిపారు . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామర్ చెడ్ గ్రామంలోఉచితపశు వైద్య శిబిరం పశువులకు ఉచిత మందులు పంపిణీ

**గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి వీఎల్ ఓ విలాసని**



**బషీరాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో దామర్ చెడ్ గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి వీఎల్వో విల్లాసాని మాట్లాడుతూ గ్రామంలోని పశువులు ఆరోగ్యం కాపాడటం రైతుల ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ముఖ్యమని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పశువుల పట్ల రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.లేగ దూడలకు నట్టల మందులు వేయాలని అన్నారు. ఇట్టి శిబిరంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకలు వేయడంతో పాటు ఆరోగ్య సూచనలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కు శాల్వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి, జె వివో భీంరెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ కేశవులు, గోపాలమిత్ర ఏం బసప్ప, సదానందం ,ఓ ఎస్ రవి, గ్రామ రైతులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఇతర రోగులకు ఇబ్బంది కలగనివ్వొద్దు

**-ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**-పరిశుద్ధం పై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు**
**-మాత శిశు సంక్షేమ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ**
**-ఆసుపత్రిలోని అన్ని విభాగాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
**-ఆసుపత్రి సూపరిండెంట్ కు ఆదేశాలు జారీ చేసిన**
**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**







**తాండూరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారులోని మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు ఇతర రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.అలాగే వైద్య సిబ్బం దితో మాట్లాడుతూ ఆస్పత్రిలో ఏవిధమైన సమస్యలు వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ వినయ్ కుమార్ ను ఆదేశించారు.ఆ సుపత్రి లో ని అన్ని విభాగాలలో ఎవరి బాధ్యతలను వారు నిర్వర్తించేందుకు మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలలో ఎలాంటి ఇబ్బందిక రమైన సమస్య లు ఉన్న తక్షణమే సరిచేయలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలు సరైన విధంగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులతో మంచిగ ప్రవర్తించాలన్నారు. ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు వంటివి పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ సుధీర్ , తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్,డి సి హెచ్ ఎస్ ఆనంద్ ,హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు జావీద్, శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి,పలువురు ప్రజాప్ర తినిధులు,సంబంధిత అధికారు లు,వైద్యులు ఉన్నారు.

# అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

**-త్వరలోనే పేదలకు సొంతింటి కళ నెరవేరుతుంది**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**తాండూరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :-** అర్హులైన ప్రతి పేద పేదవాడి సొంతింటి కళ నెరవేరుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం రోజు తాండూరు పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఇప్పటికే తాండూరు నియోజకవర్గంలో సుమారు 3500ల వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే కొన్ని గ్రామాలలో గృహప్రవేశం కూడ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోపూర్తిగా మౌళిక సదుపాయలు కల్పించిన వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు.నిరుపేదలై కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఖాళీ స్థలం లేని అర్హులైన వారికీ కూడ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరుగుతుందని చెప్పారు. అదేవిదంగా కొడంగల్ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ , తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ,కౌన్సిలర్లు జావీద్, శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**- నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా అందుతున్న భోజనని నాణ్యతపై ప్రజాప్రతినిధుల సమీక్ష.**
**- గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్.**





**ధారూర్ ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు,నాయకులు విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత,పరిశుభ్రత,మెనూ విద్యార్థుల హాజరు పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు అందిస్తున్న ఆహారం వేడి వేడిగా,పరిశుభ్రంగా ఉందో లేదో తనిఖీ చేసి,మెనూ ప్రకారం అన్నం.పప్పు.కూర వంటి పదార్థాలు సక్రమంగా అందుతున్నా యా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు.కొం తమంది విద్యార్థులతో కలిసి నేరుగా మాట్లాడి భోజన నాణ్యతపై అభిప్రా యాలు కూడా సేకరించారు.పిల్లలకు అందిస్తున్న భోజ నం రుచిగా ఉందని ప్రతిరోజూ సమయానికి అందుతు న్నదని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోలి వెంకటేశ్వర్ మాట్లా డుతూ...విద్యార్థుల ఆరోగ్యం.చదువు రెండూ సమానంగా ముఖ్యమైనవని మధ్యాహ్న భోజనం ద్వారా పిల్లలకు పోషకాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఈ కార్యక్రమం సక్రమంగా కొనసాగేందుకు గ్రామ పంచా యతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి మాట్లాడు తూ...అక్షయపాత్ర ద్వారా అందుతున్న భోజనం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని,తల్లిదండ్రులలోనూ నమ్మకం పెరిగిందని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడుతున్నాయని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఇలాంటి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవ్వాలని పేర్కొన్నా రు.గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రజాప్రతి నిధులు చూపుతున్న శ్రద్ధను అభినందించారు.ఈ పరిశీలన కార్యక్రమం పాఠశాలలో పారదర్శకత నాణ్యత పట్ల అవగాహన పెంచిన కార్యక్రమంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి ప్రశాంత్ కుమార్.గ్రామ పాలనా అధికారి సమీర్ .9వ వార్డు సభ్యుడు బేగరి రవీందర్,వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాహ్మద్ లాల్ మాహ్మద్.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖీల్ పాషా.దోమ. రమేష్.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మం డల అధ్యక్షులు విజయ్ కుమార్.ఉన్నారు.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పాండురంగారెడ్డి.ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మోరంగపల్లి అశోక్.తదితరులు పాల్గొన్నారు.